

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 29 నవంబర్ 2025




## ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారం కోసమే

**-ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం**

**-రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి**

**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారం కోసమేనని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, సమస్యను బట్టి ప్రతి బాధితునికి న్యాయం చేస్తామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలియజేశారు. శుక్రవారం

మిగతా 2లో



# రియల్ "దందా"



**అనుమతులు లేకుండానే అమ్మకాలు**

**బడా నాయకుల మద్దతు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**తేడా వస్తే బలయ్యేది**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రియల్ దందా చాలా మందిని కోటీశ్వరులను చేసింది. అన్ని అనుమతులు ఉన్న వెంచర్‌లు కొనడం మంచిదే కానీ ఆఫర్‌లకు ఆశపడి కొంటే మాత్రం బొక్కబోర్లపడడం ఖాయం. ఇటీవల కాలంలో అన్నమయ్య జిల్లాలో రియల్ బూమ్ ఉపందుకుంది. ముఖ్యంగా మదనపల్లి, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరుతోపాటు తంబళ్లపల్లి పీలేరు నియోజకవర్గాలలో కూడా అనేక రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిసాయి. ఇందులో చాలా వరకు అనుమతులు ఉన్న, మరి కొన్నిటికి మాత్రం ఎటువంటి అనుమతులు లేవు. అనుమతులు లేకుండానే వెంచర్ను వేయడం, అడ్డదారులు కరెంటు, నీరు, ఇతర వ్యవహారాలు అధికారులను మభ్యపెట్టి తెచ్చుకోవడం, ఆఫర్లు పెట్టి అమాయకులకు కట్టబెట్టడం,తర్వాత సమస్య ఉంటే జారుకోవడం ,ఇది కొందరు రియల్ మాయగాళ్ళు చేస్తున్న పని. మరి ఇందులో ఇలాంటి రియల్‌మాయకు అన్నమయ్య జిల్లా వేదిక అవుతుంది. అందరూ రియల్ ఎస్టేట్ యజమానులు కాదుగాని కొందరు మాత్రం ముందు జనాల నెత్తిన పెట్టీ తర్వాత అనుమతులు తీసుకునే బ్యాచ్‌తో కొనుగోలు దారు లకు ఇబ్బందులు తప్పవు.

> అనుమతులు లేకుండానే అన్నమయ్య జిల్లాలో అనేక ప్రాంతాలలో రియల్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇష్టం వచ్చినట్లులే అవుట్లు వెయ్యడం,ఎవరో ఒకరు పరపతి గల నాయకుణ్ణి ప్రసన్నం చేసుకోవడం,ఇష్టారాజ్యంగా ఆఫర్‌లు పెట్టీ అమ్మేయడం,అనుమతులు ఉన్నాయా అని ఎవరైనా అడిగితే మా ఎనక పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారని చెప్పడం షరా మామూలు అయ్యింది. మరి అనుమతులు లేకుండా అమ్మకాలు జరిగితే అవి అమ్మిన వారికి డబ్బులు,కొనిన వారికి ఇబ్బందులు తప్పవు.

**అధికారులు ఏం చేస్తున్నారో**

మిగతా 2లో

# మంచి చేసేందుకే ప్రజా దర్బార్

**-బాధితులకు భరోసా అందిస్తాం**

**-వైకాపా భూ బకాసురుల భరతం పడతాం**

**-చమర్తి ప్రజా దర్బార్‌కు విశేష స్పందన**

**-వైసీపీ అరాచకాలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** మంచి చేసేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారికి జరిగిన అన్యాయానికి భరోసాగా నిలిచేందుకే ప్రజాదర్బార్ బాధితులకు అండగా నిలుస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించినియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి దాదాపు 60కిపైగా అర్జీలను ఆయన స్వీకరించారు. పెద్దఎత్తున ఒంటిమిట్ట మండలానికి చెందిన పెన్న పేరూరు మరియు మంటపం పల్లె గ్రామ ప్రజలు వైకాపా నేతల చెరనుంచి మా భూములు

మిగతా 2లో



# టీడీపీ బలోపేతానికి కలిసి పనిచేద్దాం

**-పుల్లంపేట మండల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి**

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి నేత కృషి చేయాలనీ, పార్టీ పట్ల బాధ్యతగా వ్యవహరించాలి అని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సూచించారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణం రాఘవరాజుపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు పుల్లంపేట మండల నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ టీ.డీ.పీ పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. అన్ని గ్రామాల పంచాయితీ నాయకులతో మాట్లాడి వారి గ్రామంలో ఉన్న సమస్యలను అభివృద్ధికి ఏమికావాలో అడిగి తెలుసుకున్నారు, నాయకులు ప్రస్తావించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతాం,ప్రజలకు రెట్టింపు సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందే విధంగా కృషి చేస్తాం అనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఆరే సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి,ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు, ఎక్స్ మండలాధ్యక్షులు పోలూరు కృష్ణమ నాయుడు,కేశినేని నారాయణ నాయుడు,

మిగతా 2లో



సూర్య www.suryaa.com


# చిత్తూరు రామాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ జిఎత్తురాజులు పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** చిత్తూరు నగరం రాంనగర్ కాలనీ రాజారెడ్డి వీది నివాసి నాకు మంచి శిష్యుడు, రామాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ జి.ఎత్తురాజులు ఆకస్మికంగా మృతి చెందగా శుక్రవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం తన ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకంపై ప్రత్యేక కార్యక్రమం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని నాయన చెరువు పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జాతీయ సేవా విభాగం ఆదేశాలతో ప్రత్యేక కార్యక్రమం 28/11/2025 నుండి 4/11/2026 వరకు ఏడు రోజులపాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని అందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం భాగంగా విద్యార్థులు కలిసి పాఠశాల ప్రాంగణంలో అనంతరం గ్రామంలో మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రభాకర్ మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ శివరామయ్య స్థానిక సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అల్తాఫ్ భాను, కళాశాల సిబ్బంది బి అమరావతి, పి నోములమ్మ పాల్గొన్నారు.

# కల్తీ మద్యం కేసులో నలుగురికి రిమాండ్



**ములకలచెరువు మేజర్ న్యూస్:** ములకలచెరువు కల్తీ మద్యం కేసు రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన నిందితులుగా ఉన్న నలుగురిని ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలు నుండి శుక్రవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు తరలించారు. ఏ వన్ నిందితుడు జనార్దన్ రావు, ఏ 27 శ్రీనివాసరావు, ఏ 28 రమేష్ బాబు, ఏ 29 అల్లా సాక్షులను పిటి వారెంట్ పై కోర్టులో హాజరు పరచగా జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ఫరూక్ నిందితులకు 15 రోజులు రిమాండ్ విధించారు. నలుగురు నిందితులను రిమాండ్‌నిమిత్తం మదనపల్లి సబ్‌జైలుకు తరలించారు.

# మా భూములు ఎక్కడున్నాయో మాకు చూపించే నాధుడే లేడా?

## -ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామస్తుల ఆవేదన

## -ప్రజా దర్బార్‌లో జగన్మోహన్ రాజుకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** శుక్రవారం రాజంపేటలో చమర్తి జగన్మోహన్ రాజు చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామానికి చెందిన మహిళలు అర్జీలు రూపంలో ఇంచార్జ్‌కి తమ బాధలు విన్నవించుకున్నారు. గతంలో ప్రభుత్వం వారు మాకిచ్చిన భూములు మాకు ఇప్పించండి. మాకు భూములు ఆన్లైన్‌లో ఉండి మాకు అన్నదాత సుకీబవ డబ్బులు ప్రభుత్వం వారు ఇస్తున్నా కూడా, మా భూములు ఎక్కడున్నాయో మాకు చూపించే నాధుడే లేరా అంటూ వారు వాపోయారు. మా భూములు కొంతమంది అక్రమాదారుల చేతల్లోపడి వారు ఏవిధమైన పత్రాలు లేకుండా మా భూములను సాగుచేసుకుంటున్నారని అధికారులు ఎవరూ పట్టించు కోలేదని వారికి విన్నవించు కున్నారు. అందుకు ఆయన స్పందించి ఆర్డీవోకి ఫోన్ చేసి విషయం కనుక్కొని మాట్లాడారు. ఈ విషయమై జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మీకు నేను అండగా ఉంటాననీ మీ భూములు మీకు ఇప్పించే బాధ్యత నాది అని మహిళలకు భరోసా ఇచ్చారు.



# ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారం కోసమే



**(మొదటి పేజీ తరువాయి)** రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు, రాఘవరాజుపురం, తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కి నియోజకవర్గ నలు మూలల నుంచి తరలి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ లో ప్రజలు అందించిన అర్జీలను ముక్కా రూపానందరెడ్డి పరిశీలించారు. పలు భూ సమస్యలు,ఇంటి స్థలాల న్యాయపరంగా ఉన్న సమస్యలను అక్కడికక్కడే ఫోన్ మాట్లాడి పరిష్కరించడం జరిగింది. కోడూరులో ప్రజలు ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యలను అధికారులతో మాట్లాడి.. త్వరతగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే పలువురు రోడ్డు కావాలని అర్జీలు అందజేయగా వారి సమస్యను కూడా పరిష్కరిస్తామని,మిగిలిన ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,కాల వ్యవధిలో పరిష్కరించేందుకు వివిధ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా తక్షణం పరిష్కరించే సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం చూపుతామని, వైసీపీ ప్రభుత్వంలో దగాపడ్డ చాలామంది పేదలకు అండగా ఉంటామని, ముఖ్యంగా భూ సమస్యలపై, గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలియజేశారు.





# మంచి చేసేందుకే ప్రజా దర్బార్

**(మొదటి పేజీ తరువాయి)**మాకు ఇప్పించాలని,అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా మాకే అందుతున్నప్పటికీ,భూముల్లోకి మమల్ని వైకాపా నాయకులు పోనివ్వకుండా అడ్డు పడుతున్నారని చమర్తి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు .అనంతరం రాజంపేట ప్రాంతాలకు చెందిన వరదయ్య గారి పల్లె గ్రామస్తులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నేతల భూ ఆక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,లేదంటే ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని ఆయన తేల్చి చెప్పారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు పేదల భూములు లాక్కొని వారికి తీవ్ర అన్యాయం చేశారని, ఆన్లైన్లో పేదలు ఉన్న భూమిపై మాత్రం వేరొకరు ఉంటూ వారిని భూమి వద్దకు రానివ్వకుండా బెదిరింపులు ఎదుగుతున్నారని, ఇలాంటి వారికి అతి త్వరలోనే బుద్ధి చెబుతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,నందలూరు మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య,సిద్ధవటం మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ బలోపేతానికి కలిసి పనిచేద్దాం



**(మొదటి పేజీ తరువాయి)**వెంకటరమణనాయుడు,కో క్లస్టర్ తాళ్లూరు నాగరాజ,యూనిట్ ఇన్చార్జి బాసినేని మనోహర్, కర్ణం రాజా నాయుడు,కాపెర్ల రాఘవ, పచ్చ నరసింహులు, రామనారాయణ, సింగం ఆదినారాయణ రెడ్డి,శంకర్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి, భీము శేఖర్ రెడ్డి,ఆకేపాటి మణి రెడ్డి, నాగలక్ష్మికర్ రెడ్డి,మండల సెక్రటరీలు, కాకర్ల ప్రభాకర్ రావు,చవన అంజి నాయుడు, పెద్దినారాయణ,ఆకే పాటి సుధాకర్ రెడ్డి,కుప్పాల రామకృష్ణయ్య,మల్లికార్జున,జోగి నేని వెంకటసుబ్బయ్య లింగుట్ల లక్ష్మయ్య ,బీ.సీ నాయకులు బోడ వెంకటరమణ, పెంచలయ్య,లక్ష్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీఆర్వోపై రైతు దురుసు ప్రవర్తన

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం బి.కొత్తకోట మండలం,దేగానిపల్లికి చెందిన పి.చౌడప్ప కుమారుడు ఆంజనేయ రెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో తహసిల్దార్ కార్యాలయంలోకి ప్రవేశించి,పాశం వీధి వీఆర్వో అయినా రజనీకాంత్ పైకి ఘర్షణకు దిగాడు.అతని వద్ద ఉన్న ఆఫీస్ రికార్డులని బలవంతంగా తీసుకెళ్లి పోవడమే కాకుండా,అసభ్యకర పదజాలంతో దూషించి వారివిధులకు ఆటంకం కలిగించినాడని బి.కొత్తకోట తహసీల్దార్ బావాజాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రియల్ “దందా”

**(మొదటి పేజీ తరువాయి)** అనుమతి లేకుండా ముందుగానే అన్ని వసతులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటుంటే మరి అధికారులు ఏంచేస్తున్నారు అని అనుకుం టున్నారా ,ఏం చేస్తారు బడా నాయకుల ఫోన్‌లకు సలాం కొడుతూ బయట పడినపుడు నోటీసులు పంపిస్తారు.మరి అధికారులు నోటీసులకు ఆ వ్యాపారులు పట్టించుకుంటున్నారా అంటే మాత్రం అధికారులను చీపురుపుల్లతో సమానంగా చూస్తున్నారు.మరి ఇలాంటి పరిస్థితులలో ప్రజలే అప్రమత్తంగా ఉండి మోసపోకుండా అన్ని అనుమతులు ఉన్న వెంచర్లలో కొనుగోలు చెయ్యాలని పలువురు కోరుచున్నారు.



## రాబోయే ఐదేళ్లలో రైతు ఆధునిక వ్యవసాయ పద్ధతులు

**- జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని కోటకొండ, కుక్కరాజు పల్లి పంచాయితీలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల పంటలతో అనారోగ్యంతో పాటు పర్యావరణం కాలుష్యం దృశ్య భవిష్యత్తులో రైతులు ప్రకృతి వ్యవసాయంతో స్వర్ణ యుగం సాధించాలని అన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి మద్దతు ఈ అంశాలతో ముందుకు వస్తున్నట్టు చెప్పారు. ప్రతి రైతు రాబోయే ఐదేళ్లలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి ద్వారా పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ డిపిఎం వెంకట మోహన్ ప్రకృతి వ్యవసాయం భావితరాలకు వారసత్వంగా రావాలని నేడు ప్రకృతి ఆధారిత పంటలు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు వంటి చిరుధాన్యాలపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించి ఆవు మూత్రం, పేడ, వేపాకు కషాయాలతో పంటల సస్య రక్షణ చేపట్టాలని తెలిపారు. మండల పశువైద్యాధికారి విక్రం రెడ్డి పాడి పెంపకం, పాల ఉత్పత్తి, పశుగ్రాసం, నిరోధక టీకాలు, గోకులాలు, కోళ్ల పెంపకం పలు సూచనలు చేశారు.ఎఓ రమణ కుమార్ మాట్లాడుతూ రైతులు రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా వ్యవసాయం, పశు వైద్యం పై అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు రెడ్డి శేఖర్, సురేష్, శిరీష, రత్నమాలిక, సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న బి. కొత్తకోట, పిటిఎం, ములకలచెరువు మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని, ఐసిడిఎస్ ప్రాజెక్టు జిఐసిడిఎస్ ప్రాజెక్టు జిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 01-07- 2025 తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వారై ఉండాలి. పదోతరగతి ఉత్తీర్ణులై స్థానిక వివాహితులై ఉండవలెను. దరఖాస్తులు చేయదలుచుకొన్న అభ్యర్థులు అభ్యర్థులు బి. కొత్తకోట ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు పొందవచ్చునన్నారు. ములకలచెరువు మండలం పరిధిలో 7 అంగన్వాడి సహాయక పోస్టులు నామాలపల్లి- కొత్తపల్లి, కనుగొండ వారిపల్లి-ములకలచెరువు ఆర్ఎస్, కదిరినాయునికోట-గుండాలవారిపల్లి, బూర్లపల్లి-1అభ్యర్థులకు కేటాయించడం జరిగిందన్నారు.

## హార్సిలీహిల్స్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ రేంజర్స్ టీమ్ క్యాంపు



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్:** మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ రేంజర్స్ టీం నేచర్ క్యాంపులో భాగంగా శుక్రవారం హార్సిలీహిల్స్ ను సందర్శించి వివిధ పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రేంజర్స్ గంగోత్రి,మానస సరోవరం, ఏనుగు మల్లమ్మ గుడి పరిసర ప్రాంతాలు గాలిబండ మొదలగు ప్రాంతాలలో దాదాపు 100 కేజీల ప్లాస్టిక్ ను సేకరించారు.అంతేకాకుండా అడవిలో విత్తనబంతులను నాటారు.ఈ కార్యక్రమానికి కలకుంట రఘురాం పర్యావరణవేత్త, ఆర్థిక సాయం అందించారు. అటవీ శాఖ పర్యాటక శాఖ,రవాణా శాఖ వారి సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో రేంజర్ లీడర్ మోహన వల్లి,గైడ్ కమిషనర్ శకుంతలమ్మ మరియు అనిబెసేంట్ రేంజర్ టీం పాల్గొన్నారు.



# విద్య లేకపోతే వివేకం లేదు

**- బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి వెల్లడి**





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జ్యోతి చౌక్ వద్ద బి.కొత్తకోట యు/జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి,సిబ్బంది గంగాధర్,పోలీస్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ సురేష్ వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవహక్కుల కోసం పోరాడిన మహెూన్నత ఉద్యమ ప్రదాతగా,అమానుషమైన కుల వ్యవస్థను రూపుమాపటానికి,కుల వ్యవస్థను కూల్చడానికి అహర్నిశలు శ్రమించిన మహెూన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు.“థామస్ పెయిన్” వ్రాసిన “రైట్స్ ఆఫ్ మ్యాన్” పుస్తక ప్రభావంతో కుల వ్యవస్థ, అంటరాని తనం మీద “గులాంగిరి” అనే గ్రంధాన్ని రచించి ఉద్యమించిన ఒక శక్తి జ్యోతిరావ్ పూలే అన్నారు.బడుగుల హక్కుల కోసం పోరాడిన మహా మనిషి పూలే అన్నారు.పూలే మాటలు గుర్తు చేస్తూ విద్య లేక వివేకం లేదు.వివేకం లేక నీతి లేదు,నీతి లేనిదే పురోగతి లేదు,పురోగతి లేక విత్తం లేదు,విత్తం లేకనే శూద్రులు అధోగతి పాలయ్యారు,ఇంత అనర్థం ఒక్క విద్య వల్లనే.కావున బలహీన వర్గాలు,మహిళలు విద్య వల్లనే సమాజంలో ఉన్నత స్థానం పొందుతారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాస్ సింగన్న,బాస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్,,జర్రపల్లి రామంజి,దేవరింటి కుమార,బంగారు వెంకటరమణ,పాగొండ సమీవుల్లా,సిద్ధప్ప నాయుడు,షఫీ,బీరంగి గోపి,రాధ,పూల వెంకటేష్,గంగన్న,రవి,దేరంగుల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం రాఘవ రాజు పురంనకు చెందిన వైసీపీ నాయకులు దొంతి రెడ్డి రాజారెడ్డి తోపాటు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మండలంలో ఉన్న సమస్యలును క్షుణ్ణంగా చర్చించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు తొందరగా తొలుగుతాయిని సమాధానం ఇచ్చారని రాజారెడ్డి అన్నారు.అదే విధంగా రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల గురించి ఆయనతో చర్చించాలని కలిసినట్లు వైసీపీ నేతలు ద్వారా తెలియవచ్చింది.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కొంతమంది నాయకులు కూడా లేకపోలేదని మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ పంచాయతీ ఎన్నికలు హెూరా హెూరీగా జరుగనున్నాయని, అందువల్ల ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రయత్నిస్తున్నారు.ఈ సందర్భంగా తిరుపతిలోని ఎంపీ మిథున్ రెడ్డి స్వగృహం నందు దొంతి రెడ్డి రాజారెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**-జేఏసీ అఖిలపక్ష నాయకులు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని చెప్పి జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు శుక్రవారం ఆర్ %డ% బి బంగ్లా ఆవరణంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చెప్పి ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో రాజంపేటకు వచ్చి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జిల్లా కేంద్రం చేద్దాం, మెడికల్ కాలేజీ , అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి, సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం జనసేన పార్టీ ప్రజా సంఘాలు, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మదనపల్లెలో నేడు కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

**- హాజరుకానున్న ఏఐసీసీ,జిల్లా పార్టీ నాయకులు**

**- నియోజకవర్గం ఇంచార్జి మల్లెల పవన్ కుమార్ రెడ్డి వెల్లడి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని జెసిఎం కమ్యూనిటీ హాల్ నందు నేడు అనగా (శనివారం) ఉదయం 11 గంటలకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ కె.మహేంద్రన్,ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి,ఏఐసిసి సెక్రటరీ గణేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని,అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గొల్లపల్లి ఆనంద్,జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు ఆదినారాయణ,ఇతర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యంగా సంస్థాగతంగా పార్టీని నిర్మాణం చేయుట మరియు భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించడం జరుగుతుందన్నారు.కావున ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# క్వాంటం-సెక్యూర్ స్మార్ట్ గ్రిడ్లపై జాతీయ స్థాయి ఎఫ్డిపి విజయవంతంగా ముగింపు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఫ్యాకల్టీ అభివృద్ధి కేంద్రం ప్రాయోజకత్వంతో నిర్వహించిన ఐదు రోజుల జాతీయ స్థాయి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం "ఎలక్ట్రిక్ వాహనాల కోసం క్వాంటం-సురక్షిత సైబర్ భౌతిక వ్యవస్థలతో స్మార్ట్ గ్రిడ్ల భద్రత" నవంబర్ 24 నుంచి 28, 2025 వరకు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సాంకేతిక సంస్థలు, జాతీయ సాంకేతిక సంస్థలు, భారత సాంకేతిక సంస్థలు, ఇంకా ప్రముఖ పరిశ్రమల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, నిపుణులు పాల్గొన్నారు .ప్రారంభ సమావేశానికి అన్నమాచార్య యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పి. బాల చెన్నయ్య, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపకులపతి డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి ఆధునిక విద్యుత్ వ్యవస్థలలో స్మార్ట్ గ్రిడ్ల ప్రాముఖ్యత, విద్యుత్ వాహనాల అనుసంధానం, క్వాంటం-సురక్షిత విధానాల పాత్ర గురించి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ కొత్త సాంకేతిక విలువలను అధ్యాపకులు అవలంబించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ఆ దిశగా మంచి అవకాశం కల్పించిందని అభిప్రాయపడ్డారు. విభాగాధిపతి డాక్టర్ పి. బాల చెన్నయ్య విభాగం చేసిన ఏర్పాట్లు, సమన్వయంపై వివరించారు. సమన్వయకర్త డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు రెడ్డి దేశంలోని ప్రముఖ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ ఎఫ్డిపి ప్రత్యేకత అని తెలిపారు. మొదటి రోజు సమావేశాల్లో, ఐఐటీ తిరుపతికి చెందిన డాక్టర్ విక్రమ్ కుమార్ పూడి స్మార్ట్ గ్రిడ్లలో సైబర్ భద్రత, క్వాంటం గణన ప్రభావం, భవిష్యత్ విద్యుత్ వ్యవస్థల సవాళ్లపై విశ్లేషణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. రెండో సమావేశంలో జీఈ సంస్థలో ప్రముఖ ఇంజినీర్ శ్రీ శివనాయక్ జరపాలస్మార్ట్ గ్రిడ్ నిర్మాణం, విద్యుత్ వాహనాల అనుసంధానం, లోడ్ నిర్వహణ, పరిశ్రమల్లో ఎదురయ్యే సవాళ్లపై వివరించారు.రెండవ రోజు కార్యక్రమంలో, మొదటి సమావేశాన్ని జాతీయ సాంకేతిక సంస్థ గోవా కు చెందిన డాక్టర్ సురేష్ మిక్కిలి "స్మార్ట్ గ్రిడ్ ఇండియా" అంశంపై నిర్వహించారు. భారత దేశంలో స్మార్ట్ గ్రిడ్ల ఎదుగుదల, ప్రభుత్వ విధానాలు, పంపిణీ స్వయంచాలకరణ మరియు ఆధునిక గ్రిడ్ నిర్వహణ పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. రెండవ సమావేశంలో ఐఐటీ తిరుపతికు చెందిన డాక్టర్ విఘ్నేష్వి"సమగ్ర సైబర్-భౌతిక స్మార్ట్ గ్రిడ్ నియంత్రణ" అంశంపై ఆధునిక కృత్రిమ మేధస్సు ఆధారిత నియంత్రణ విధానాలు, గ్రిడ్ స్థిరత్వం, అనుసంధాన విధానాలపై చర్చించారు.మూడవ రోజు సమావేశాల్లో, జాతీయ సాంకేతిక సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్ సూర్యాంష్ డోంగ్రే "కేపీ సిద్ధాంతం, క్వాంటం డాట్ కాంతి గ్రాహకాలు మరియు తక్కువ తీక్షణత కాంతి గ్రహణ" అంశంపై నానో సంసారకాలు మరియు అధునాతన కాంతి గ్రహణ సాంకేతికతపై వివరించారు. రెండవ సమావేశంలో జాతీయ సాంకేతిక సంస్థ పుదుచ్చేరికు చెందిన డాక్టర్ హేమచందర్ అల్లంసెట్టి "బ్యాటరీవిద్యుత్‌వాహనాలు"అంశంపై బ్యాటరీ సాంకేతికత, ఛార్జింగ్ సదుపాయాలు, భవిష్యత్ లో బ్యాటరీల అభివృద్ధిపై వివరణ ఇచ్చారు.నాలుగవ రోజు కార్యక్రమంలో టీవీఎస్ మోటార్ కంపెనీ (బెంగళూరు) డిప్యూటీ మేనేజర్ శ్రీ కోల్లా సంపంగి సమ్బయ్య "విద్యుత్ వాహనాలు" అనే అంశంపై పరిశ్రమ స్థాయి జ్ఞానాన్ని, బ్యాటరీ నిర్వహణ వ్యవస్థలు, సురక్షిత ప్రమాణాల గురించి పాల్గొనువారికి వివరించారు.ఐదవ రోజు సమావేశాల్లో, ఐఐటీ తిరుపతికు చెందిన డాక్టర్ అరవింద్ ఎస్ "క్వాంటం భద్రత పునాది మరియు గణనాత్మక ప్రయోజనం"అంశంపై క్వాంటం-ప్రతిరోధక ఆల్గోరిథములు, భవిష్యత్ సైబర్ భద్రత దిశ మరియు క్వాంటం గణన ప్రయోజనాలపై ముఖ్య విషయాలు వివరించారు.





అనంతరం జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ కు చెందిన డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ "మైక్రోగ్రిడ్లు మరియు వాటి గ్రిడ్ అనుసంధానం" అంశంపై మైక్రోగ్రిడ్ నియంత్రణ, నూతనీకరణ శక్తి అనుసంధానం, స్థిర విద్యుత్ నెట్వర్క్‌లపై శాస్త్రీయ వివరాలు అందించారు. చివరి రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ (జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్) ప్రధాన అతిథిగా హాజరయ్యారు. అన్నమాచార్య యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పి. బాల చెన్నయ్య కలిసి పాల్గొనువారికి ప్రమాణపత్రాలను అందజేశారు. దేశంలోని పలు ప్రముఖ సాంకేతిక సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమం తమకు అత్యంత ఉపయోగకరమైందని అభిప్రాయపడ్డారు.ఈ ఐదు రోజుల అధ్యాపకాభివృద్ధి కార్యక్రమం ద్వారా స్మార్ట్ గ్రిడ్లు, క్వాంటం భద్రత, విద్యుత్ వాహన సాంకేతికత, సైబర్ భౌతిక వ్యవస్థలు, భవిష్యత్ విద్యుత్ నెట్వర్క్‌ల రూపకల్పన వంటి ప్రధాన రంగాలలో అధ్యాపకులు ఆధునిక జ్ఞానాన్ని ఆర్జించారు. పరిశ్రమ-విద్య, పరిశోధన -అభివృద్ధి అనుసంధానానికి ఈ కార్యక్రమం విలువైన వేదికగా నిలిచింది.

# తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** జలజీవన్ మిషన్ ద్వారా రాయచోటి పీలేరు మరియు తంబళ్లపల్లి లలోని 18 మండలాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జల జీవన్ మిషన్ ప్రాజెక్టుపై గ్రామీణ నీటి సరఫరా శాఖ రెవెన్యూ రహదారులు మరియు భవనాల శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సతీష్ జల జీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా పీలేరు తమ్ముళ్ళపల్లి రాయచోటి లలోని 18 మండలాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్టు మొదటి ఫేసు ఏప్రిల్ 2025లో ప్రారంభమైందని ప్రాజెక్టు పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు.ఈ ప్రాజెక్టు మొదటి ఫేసులో మొత్తం 18 మండలాలలో 241 గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా అందించబడుతుందన్నారు. మొదటి ఫేసులో గండికోట రిజర్వాయర్ ద్వారా 1.683 టీఎంసీల నీళ్లను మరియు వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా 0.175 టీఎంసీ నీటిని కరువు ప్రాంతాలకు అందించబడతాయన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గండికోట మరియు వెలిగల్లు రిజర్వాయర్ల ద్వారా కరువు ప్రాంతాలకు త్రాగునీటిని అందించడం కోసం 2370 కోట్ల రూపాయలతోఏప్రిల్ 2025 లో ప్రారంభించబడిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అక్టోబర్ 2027 కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు చర్యలు వేగవంతం చేయాల న్నారు. ప్రాజెక్టు వేగవంతం కోసం అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూ సేకరణ పనులలో పెండింగ్ పనుల వేగవంతం కోసం రెవెన్యూ శాఖ రామిరెడ్డి సర్వ శాఖ కోసం సహకరించాలని ఆదేశించారు. అటవీ శాఖ నీటి పారుదల శాఖ రహదారులు మరియు భవనాల శాఖల అధికారులు గ్రామీణ నీటి సరఫరా శాఖతో సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,ఆర్డబ్ల్యూఎస్‌శాఖఅధికారి సతీష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విజయ మహేష్

## రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రశంసలు

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు విజయ మహేష్ గురువారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీ, పరిశ్రమలు మరియు సమాచార శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధి పట్ల చూపిస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "పీలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి నాయకత్వంలో పురోగతిపనులు వేగవంతమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలతో మమేకమై, కార్యకర్తలకు తోడుగా నిలుస్తూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ఆయన నిరంతర కృషిగా కొనసాగుతోంది," అని పేర్కొన్నారు. అదే విధంగా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తూ నూతన పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించడం ద్వారా పెట్టుబడులను పెద్ద ఎత్తున తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ శాతం 100 సఫలీకృతులయ్యారని ఆయన తెలిపారు. "లోకేష్ విజన్, పట్టుదల రాష్ట్రానికి కొత్త అవకాశాల ద్వారాలు తెరిచాయి. పరిశ్రమల ద్వారా భారీగా ఉద్యోగావకాశాలు సృష్టించబడుతున్నాయి," అని



మహేష్ రాజా అభినందించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా మంత్రి నారా లోకేష్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు విజయం మహేష్ తెలిపారు.

# అట్టహాసంగా ముగిసిన విజయభారతి క్రికెట్ లీగ్ - 2025

## - విజేతగా ఆవిర్భవించిన రాయల్ ఛాలెంజర్స్
## - జట్లకు ట్రోఫీలు అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు ఆదేశాలతో ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు ఆద్వర్యంలో స్థానిక జిఆర్టీ మైదానం రెండు రోజులపాటు జరిగిన ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ లీగ్-2025లో రాయల్ చాలెంజర్స్ జట్టు విజేతగా ఆవిర్భవించింది.మొదటి రోజు జరిగిన క్వాలిఫైయింగ్ మ్యాచులలో మొత్తం ఎనిమిది టీములు పాల్గొనగా వాటిలో రాయల్ చాలెంజర్స్,విక్టరీ స్ట్రైకర్స్, రాయల్ ఎంపరర్స్,క్లాసిక్ నైట్స్ నాలుగు టీములు సెమీఫైనల్ పోటీలకు అర్హత సాధించాయి.వీటిలో రాయల్ చాలెంజర్స్,విక్టరీ స్ట్రైకర్స్ తో తలపడి విజయం సాధించగా,రాయల్ ఎంపరర్స్ పై క్లాసిక్ నైట్స్ టీం విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించాయి.ఫైనల్ మ్యాచులో టాస్ గెలిచి క్లాసిక్ నైట్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ కు దిగిన రాయల్ చాలెంజర్స్ నిర్ణీత 10 ఓవర్లలో సంతోష్ వీరోచిత బ్యాటింగుతో పరుగుల వరద పారించడంతో ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 112 పరుగులు సాధించింది.సంతోష్ కేవలం 26 బంతుల్లో 49 పరుగులు సాధించి జట్టు విజయానికి గట్టి పునాది వేసాడు.49 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద బారీ షాట్ కు యత్నించి ఔట్ అయ్యి వెనుదిరిగాడు.దీంతో రాయల్ చాలెంజర్స్ టీం 112 పరుగులు సాధించింది.అనంతరం లక్ష్య చేధనకు దిగిన క్లాసిక్ నైట్స్ టీం పది ఓవర్లు ముగిసే సరికి ఆరు వికెట్ల నష్టానికి కేవలం 82 పరుగులు మాత్రమే సాధించింది. దీంతో రాయల్ చాలెంజర్స్ సునాయసంగా విజయం సాధించింది.క్లాసిక్ నైట్స్ టీంలో చరిత్ 29,కెప్టెన్ మణికంఠ 18 పరుగులు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు సాధించలేక పోయారు.విజయం సాధించిన రాయల్ చాలెంజర్స్,రన్నర్స్ గా నిలచిన క్లాసిక్ నైట్స్ జట్లకు మదనపల్లి శాసనసభ్యుడు షాజహాన్ బాషా, విజయ భారతి పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఎన్.సేతు,ప్రిన్సిపాల్ నిశ్చిత,బిటి కళాశాల ప్రిన్సిపాల్ మలిగి రాఘవరెడ్డిలతో కలసి ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో గెలు పోటములు సహజమని,క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రికెట్ లీగ్ -2025లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.



# మత్తు పదార్థాలతో జీవితం చిత్తు

■ విద్యార్థి దశ నుండే అవగాహన కలగాలి ■ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలి – సీఐ మస్తాన్



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాలతో జీవితం చిత్తవుతుందని, విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలపై అవగాహన కలిగించుకొని చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసే బాధ్యతను తీసుకోవాలని రాజంపేట రూరల్ సీఐ మస్తాన్ తెలియజేశారు. శుక్రవారం పుల్లంపేట లోని ఎస్.బి.వి.డి. ఇంటర్మీడియట్ కళాశాలలో విశ్వ హిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త యువ వికసిత భారత్' అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మాదక ద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే హానులను విద్యార్థులకు వివరించారు.ఎం.పీ.డీ.వో. జయశ్రీ మాట్లాడుతూ, "దేశానికి వెన్నెముక యువత. అలాంటి యువకులు చెడు అలవాట్ల పాలైతే, అది దేశానికే ప్రమాదకరం" అని అన్నారు. ఎం.ఈ.ఓ. చక్రధర్ రాజు, "మనం ఈ చెడు అలవాట్లు ఏవీ చేయకూడదు. మన చుట్టూ ఉన్నవారికి కూడా ఈ మాదక పదార్థాల హానులను వివరించాలి" అని విద్యార్థులను కోరారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తాన్ మాట్లాడుతూ,"యువకులుచెడు అలవాట్లు పట్టు కుంటే,వారుమాత్రమే కాకుండా, వారి కుటుంబాల సభ్యులుకూడారోడ్డుమీదపడతారు. అలాగే సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతాయి. కాబట్టి మనందరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి" అని స్పష్టం చేసారు. ఎం.ఈ.ఓ. చక్రధర్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ రాజు, బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ రవి, జిల్లా కార్యదర్శిజయ సింహా స్వామి, అడ్వకేట్ మనోహర్ రెడ్డి, అరుణ్ కుమార్ రాజు, పెంచల్ రెడ్డి, నరేంద్ర, రవి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ పార్వతి పరమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

■ ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు ■ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం, నిమ్మనపల్లి రోడ్డు నందు గల శ్రీ పార్వతి పరమేశ్వర శివాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,భక్తులుఘనస్వాగతం పలికారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయగా,ఆలయ కమిటీ సభ్యులు శాలువా,పూలమాలతో సన్మానించారు. ఆలయ స్థిర జీర్ణోధారణ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని ఆలయ కమిటీ



సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మిక విలువలతోనే మనిషి ప్రశాంతమైన జీవితం గడపగలడన్నారు.ఆలయాన్నినూతనంగా సర్వాంగ సుందరంగానిర్మించడంసంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాశ్చత్య పోకడలతో సమాజం పెడత్రోవ పట్టకుండా ఆధ్యాత్మిక విలువ లను పెంపొందించి సన్మార్గంలో నడిపించడానికి ఆలయాలు దోహదపడతాయన్నారు. అలాగే తమవంతు ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ సహాయ,సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పాత్రికేయులు నక్కింటి మోహన్,నక్కింటి రవీంద్ర,మోడెం శ్రీనివాస రావు,కేతిరెడ్డి ఈశ్వర్ రెడ్డి,డి.ఎస్.లక్ష్మీపతి,మణి కుమార్ భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ నైపుణ్యాలపై విశ్వం డిగ్రీ కళాశాలలో ప్రత్యేక శిక్షణ

– హాజరైన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు పంచాయతీలోని విశ్వం డిగ్రీ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్ వికాసానికి దారితీసే ఓరియెంటేషన్ అండ్ ఇండక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ శిక్షణ సంస్థ 'కౌటిల్య' బృందం విద్యార్థులకు ఎంప్లోయబిలిటీ స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్ పై ఒక్కరోజు ప్రత్యేక శిక్షణ అందించింది.కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ నిర్మాణంలో ఇలాంటి కార్యక్ర మాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువత కృత్రిమ మేధ,డేటా సైన్స్,ప్రోగ్రామింగ్ వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు.మీ మూడు సంవత్సరాల డిగ్రీ చదువు మీ జీవితాన్ని తీర్చిదిద్దే బంగారు అవకాశం.అకడమిక్ చదువుతో పాటు తార్కిక ఆలోచన,సమస్య పరిష్కారం, భావ వ్యక్తీకరణ,టీం వర్క్ వంటి జీవిత నైపుణ్యాలు తప్పనిసరని ఆయన పిలుపునిచ్చారు. అదనంగా ,ప్రముఖ రచయితల పుస్తకాలు చదవడం ద్వారా వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. సీనియర్ మేనేజర్ ఎన్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం దేశవ్యాప్తంగా అరిత్మేటిక్,రీజనింగ్,ఇంగ్లీష్,జనరల్ నాలెడ్జ్ అనే కామన్ సిలబస్‌తో దాదాపు 30 పరీక్షలు నిర్వహిస్తున్నారనితెలిపారు.డిగ్రీతోపాటుప్రభుత్వ ఉద్యోగాల కోసం కూడా సిద్ధం అయితే విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం ఒక విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందన్నారు."సెల్యూట్ కొట్టే స్థాయి నుండి సెల్యూట్ కొట్టించుకునే స్థాయికి ఎదగాలని, కష్టపడే విద్యార్థుల జీవితంలో అవకాశాలు కొరత ఉండవని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, ఐక్యూసీఏ కో-ఆర్డినేటర్ శివప్రసాద్, విభాగాధిపతులు లక్ష్మీనారాయణ, అనురాధ, రాజగోపాల్, బావాజాన్, అరుణాదేవి సహా అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రాఘవరాజుపురం టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

టీడీపీ పార్టీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరులో రాఘవరాజుపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గ నలు మూలల నుంచి తరలి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డిస్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్‌లో ప్రజలు అందించిన అర్జీలను ముక్కా రూపానందరెడ్డి పరిశీలించారు. పలు భూ సమస్యలు ఇంటి స్థలాల న్యాయపరంగా ఉన్న సమస్యలను అక్కడికక్కడే ఫోన్ మాట్లాడి పరిష్కరించారు.కోడూరులోప్రజలు ఎదురు కుంటున్న ట్రాఫిక్ సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే పలువురు రోడ్డు కావాలని అర్జీలు అందజేయగా.. వారి సమస్యను కూడా పరిష్కరిస్తామని మిగిలిన ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,కాల వ్యవధిలో పరిష్కరించేందుకు వివిధ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి:



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులువారిపల్లి మండలం బోటుమీదపల్లి గ్రామానికి చెందిన కస్తూరి ఉమా కు 20 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి ఇంటి వద్ద ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. అనంతరం అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలు ఆర్థిక భారం నుంచి బయటపడుతున్నాయి. ప్రతి అర్హుడి విన్నపం ప్రభుత్వానికి చేరేలా సహాయం త్వరగా అందేలా మా తరఫున నిరంతరం ప్రయత్నం కొనసాగుతోందని అని అన్నారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది కష్టకాలంలో ప్రజలకు ధైర్యం ఇచ్చే గొప్ప పథకం. సాధారణ కుటుంబాలకు ఇది నిజమైన భరోసా. నాయకులుగా ప్రజల వద్దకి వెళ్లి ఈ సహాయాన్ని అందించడం మా బాధ్యత మాత్రమే కాదు గౌరవం కూడా ప్రభుత్వ సంక్షేమం ప్రతి ఇంటికి చేరేలా నిరంతరం శ్రద్ధ తీసుకుంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## టిడిపి మండల కో క్లస్టర్ ఇన్చార్జిగా చుక్కా యనాది

**నందలూరు మేజర్‌న్యూస్:** మండలం టిడిపి మండల కో క్లస్టర్ ఇన్చార్జిగా చుక్కాయానదినియమించినందుకుతెలుగుదేశంపార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కి మండల ముఖ్య నాయకులకు చుక్క యానాది ధన్యవాదాలు. ఈ సందర్భంగా చుక్క యానాది మాట్లాడుతూ నందలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకర్తల సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని వాటిని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరే విధంగా చేస్తామన్నారు. మండల అభివృద్ధికి కావలసిన ప్రణాళికనురూపొందించి రానున్న రోజుల్లో మండల అభివృద్ధిలో ముందుండే విధంగాతమ వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నందలూరు మండలంలో అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా ఇప్పటినుండే ప్రణాళికలను రూపొందిస్తామని తెలియజేశారు.



# పదో తరగతి పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు పెంపు



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులు 2026 మార్చి లో జరుగు పరీక్షల కోసం ఫీజు చెల్లించుటకు డిసెంబర్ 6 తేదీ వరకు గడువు పెంచిందనీ 9వ తేదీ వరకు 50 రూపాయలు ఆలస్యరుసుము తో ,12వ తేదీ వరకు 200 రూపాయల ఆలస్య రుసుము తో,500 రూపాయలు ఆలస్య రుసుముతో 15వ తేదీ వరకు చెల్లించవచ్చని అన్నమయ్య జిల్లా డిసిఇబి సెక్రెటరీ తాటిపర్తి గంగాధరం తెలియజేశారు ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు గమనించి గడువు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా bse.ap.gov నందు ఆన్లైన్ పేమెంట్ చేయవలసిందిగా తెలియజేశారు

## అంగన్వాడీ సహాయకుల కోసం పీలేరు సెక్టార్‌లో 9 ఖాళీలు : దరఖాస్తులు ఆహ్వానం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు సెక్టార్ పరిధిలో మొత్తం తొమ్మిది అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగాఉన్నట్లు సిడిపిఓ రాజమ్మ తెలిపారు. కె.వి.పల్లి మండలంలో 2, కలకడ మండలంలో 5, పీలేరు మండలంలో 2 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. ఈ పోస్టులకు దరఖాస్తులు 7-12-2025 సాయంత్రం 5 గంటలలోపు పీలేరు సిడిపిఓ కార్యాలయంలో జమ చేయాలని సూచించారు. ఖాళీల భర్తీ ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# తుఫాన్ వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### తాహసిల్దార్ స్పందన

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : రెండురోజులపాటు తుఫాన్ ప్రభావం మండలంలో ఉండబోతుందని వాతావరణ శాఖ తెలియజేయడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ స్పందన, శుక్రవారం ,ఓ ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసేఅవకాశం ఉందని ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని వాగులు, వంకలు, పిడుగులు పడే సమయంలో జాగ్రత్తలు పాటించడం విద్యుత్ స్తంభాల వద్ద రైతులు పొలాల్లోకి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. తుఫాను ప్రభావంతో ఎటువంటి ప్రమాదాలు ఆయా గ్రామాలలో తలెత్తిన ఏవైనా సమస్యలుఉన్నవెంటనేకార్యాలయాన్నిసంప్రదించాలని సంబంధిత అధికారులందరూప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె వివరించారు. ముఖ్యంగా ప్రజలు ఏదైనా అవసరమైతే తప్ప బయటికి రాకుండా మీ నివాస గృహాలలో ఉండాలనిఅనవసరంగాబయటికి తిరగవద్దని ఆమె ప్రజలకు తెలియజేశారు

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగినరాష్ట్రోపాధ్యాయసంఘంకార్యవర్గ సమావేశం మండల శాఖ అధ్యక్షులు షఫీవుల్లా ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని ఉపాధ్యాయ సమస్యలుపరిష్కరించాలనిప్రభుత్వాన్నికోరారు. ఈసందర్భంగానూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా పి. లీలా కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగాబిలక్ష్మీకాంతమ్మఆర్థికకార్యదర్శిగామార్కండేయ రెడ్డి ఎన్నికయ్యారు



నూతన కమిటీ ఎన్నికైన సభ్యులు

# కనుల పండువగా అయ్యప్ప రథోత్సవం..



**ములకలచెరువు ,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి రథోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవను ఆలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ మరియు వీధులలో ఊరేగింపుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భజన, కీర్తనల మధ్య స్వామి వారి రథోత్సవం కొనసాగింది. ఈ సందర్భంగా మాల ధారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో 18మెట్లపూజాకార్యక్రమాన్నివైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోములకలచెరువు సమీపంలోని అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# కురవంక ఉపసర్పంచి భారతిపై అవిశ్వాస తీర్మానం

### – పదిమంది వార్డు సభ్యుల మద్ధతు – ఆమోదం తెలిపిన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కురవంక ఉపసర్పంచ్ బైగారి భారతిపై అవిశ్వాస తీర్మానం పెట్టారు. పదిమంది వార్డు సభ్యులు ఉపసర్పంచ్ భారతిపై వ్యతిరేకంగా ఓట్లు వేశారు. సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సమక్షంలో ఈ అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షించింది. పంచాయతీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకాని కారణంగా ఉప సర్పంచిపై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు వార్డు సభ్యులు సబ్ కలెక్టరుకి తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కురవంక ఉపసర్పంచ్ అవిశ్వాస తీర్మానం నివేదికను అన్నమయ్య జిల్లా కలెక్టరుకు పంపిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఉపసర్పంచ్ భారతిని తొలగింపుకు దాదాపు ఖరారు అయ్యింది. త్వరలోనే వార్డు సభ్యుల సమక్షంలో నూతన ఉప సర్పంచిని ఎన్నుకోవడం జరుగుతుందని సర్పంచ్ చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎంపీడీవో,డిఎల్పిఓ నాగరాజు,పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్,గిరిధర్,సర్పంచ్ పసుపులేటి చలపతి,వార్డ్ సభ్యులు కృష్ణమూర్తి,షాజహాన్ బాషా, చంద్రకళ, గుల్జార్,అనిత,శ్రీనివాసులు,చంద్రిక,గులాబ్ జాన్,నాగరాజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేట ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### – మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** జిల్లా సర్వోన్నత అధికారి వారి ఆదేశాల మేరకు, వాతావరణ శాఖ నుండి అందిన తాజా సమాచారం ప్రకారం రాబోయే రెండు రోజులు తుఫాన్ ప్రభావం అన్నమయ్య జిల్లాపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. శుక్రవారం ఓ ప్రకటనలో మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29- 30 తీవ్ర వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశముంది. అందువల్ల ప్రజలందరూ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించవలసినదిగా తెలియజేశారు.(1)అత్యవసర పరిస్థితులు తప్ప వర్షంల బయటకు వెళ్లరాదు.(2)తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసు కోవాలి.(3) వంకలు, వాగులు, నదులు, చెరువులు, జలాశయాలు అన్ని నిండుకుండల్లా ఉన్నాయి.సరదా కోసం నీటిలో దిగకూడదు / దింపకూడదు. (4)ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశాల వద్ద అధికారులు రేడియం స్టిక్కర్లు, రిబ్బన్లు,సూచిక బోర్డు లు ఏర్పాటు చేసి ఉన్నాము.(5 )తుఫాను గాలి వానలు లేదా ప్రకృతి విపత్తుల సందర్భంలో ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న ఉదాహరణకు విద్యుత్ అంతరాయం రోడ్లు దెబ్బతినడం చెట్లు లేదా విద్యుత్ వైర్లు తెగిపడిపోవడం ఇళ్లల్లోకి నీరు చేరడం పంట నష్టం ఆహార కొరత లేదా తాగునీరు తదితర సమస్యలు సంభవించినప్పుడు ఎవరికైనా ఎక్కడైనా ప్రమాదం గమనించినచో తక్షణం కంట్రోల్ రూమ్‌కు లేదా మీ పరిధిలోని వార్డు సచివాలయ సిబ్బందికి సమాచారం కింద తెలిపిన ఫోన్ నెంబర్‌కు తెలియ చేయ వలసిందిగా. ఆయన కోరారు. 08565-240336 అదేవిధంగా పైన తెలిపిన జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులోని బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పీలేరు మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ దేశంలోని తాడిత, పీడిత, బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాలతో పాటు మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకి అర్పించే నివాళులు అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ లోని సభ్యుల పిల్లల విద్యాభ్యాసం కోసం ఈ సందర్భంగా స్టేషనరీ సామాగ్రిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాజు, పీలేరు మండల అధ్యక్షులు రామయ్య, సభ్యులు చంగల్ రాయుడు, రాజా, సోమశేఖర్, రమేష్, షణ్ముగం, రాజేంద్ర, మల్లికార్జున, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### వైయస్సార్ విద్యార్థి విభాగం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నందు చైతన్య జూనియర్ కళాశాల లో శుక్రవారం వైయస్సార్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకుఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అస్పృస్యులకు కూడా బోధించుటకు ఉపాధ్యాయు లెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలోఅనేకఆర్థికఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినాపట్టువదలక తన మిత్రు లెట్కనగోవింద్,వల్వేకర్‌లసహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యంచేయడాన్నిపూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలోబాల్య వివాహాలు సర్వసాధా రణంగా జరిగేవి. ముసలి వారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతు వులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహంచేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించిపూలే ప్రజల్లో చెట్కతన్యం తీసుకువచ్చాడు. స్వయంగావితంతువులకు వివాహాలుజరిపించాడు. 1864లో గర్భస్రావ వ్యతిరేకకేంద్రాన్ని స్థాపించి, వితంతువు లెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటికేంద్రంస్థాపించడం ఇదే మొదటిసారి దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరంసమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మపూలే 1890నవంబరు28నకన్నుమూశాడు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం

బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పిలుపు - బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అమల్లోకి తీసుకురావాలని డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగింది.అదే విధంగా మార్కెట్ యార్డ్ వద్ద గల అన్న క్యాంటీన్ ఎదుట పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో బీసీహెచ్ పిఎస్ కమిటీ సభ్యులతో కలిసి పూలే విగ్రహానికి గజమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్బంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలేఆశయాల సాధన కోసం బీసీ హక్కుల పోరాట సమితి కట్టుబడి కొనసాగుతుందని ప్రకటించారు.ఆయన చూపించిన మార్గంలోనే ఎల్లప్పుడూ ముందుకు



నడుస్తామన్నారు.మదనపల్లి జిల్లా సాధనలో ఎప్పటికప్పుడు బీసీ హక్కుల పోరాట సమితి కీలక పాత్ర పోషించి,అన్ని నియోజకవర్గాల్లోనూ ఉద్యమాల్లో పాల్గొందని గుర్తు చేశారు.ఎట్టకేలకు మదనపల్లి జిల్లా కల సాకారమైన సందర్భంగా జిల్లా ఉద్యమ నేతలందరికీ శుభాకాంక్షలు,కృతజ్ఞతలు తెలిపారు.బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని ప్రకటించారు.ఇందుకోసంఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యులను ఒక్కొక్కరిని వ్యక్తిగతంగాకలుసుకొనివారికివినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎన్నికల సందర్భంగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వెంటనే బిసిరక్షణ చట్టంఅమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీలు చాలా రంగాల్లో అన్నివిధాల వెనుకబడి ఉన్నారని,వారిని ముందుకు తీసుకెళ్లాలంటే 50 శాతం రిజర్వే షన్లతోనే సాధ్య మనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వై.వి. శేఖర్ నాయుడు, రామ లింగయ్య,చిన్న రెడ్డప్ప, కరామత్ బాషా, సుబ్బరాజు,రమణ,రామాంజులు,శేషాద్రి నాయుడు,లక్ష్మీనారాయణ,ఏఈరాయల్ బాబు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ,సిద్ధయ్య ,శ్రీనివాసులు, మల్లికా, రేఖ,సుబ్రహ్మణ్యం,దామోదర్ రాజులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు పూలే

– కొనియాడిన టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు

**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల ఆత్మబంధువు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పి సుకుమార్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని పుంగనూరు పట్టణంలోని ముడియప్ప సర్కిల్ నందు గల ఆ మహనీయుడు విగ్రహానికి సుకుమార్ బాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ అగ్రవర్ణాలు ఆధిపత్యం చెలాయిస్తున్న ఆ రోజుల్లో బడుగు, బలహీన వర్గాలకు విద్య ఆవశ్యకతను తెలియజేసి వారిలో చైతన్యం నింపారని కొనియాడారు.పూలే ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పెద్దపేట వేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు అద్దాల నాగరాజ, తేజ,అఫ్రోజ్ బాషా,జబీవుల్లా,మేస్త్రి కృష్ణ, బిజెపి నాయకులు జగదీష్ రాజు, మాధవ్, రాజారెడ్డి,



నాబాల కుమార్,నరసింహులు,మల్లికా రాణి జూనియర్‌కళాశాలప్రిన్సిపాల్‌గంగాధర్ నాయుడు, లెక్చరర్ హరిబాబు,శుభారాం డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్,డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను కడప రెవెన్యూ డివిజన్లోనే ఉంచాలి



జేఏసీ నాయకులు ఒంటిమిట్ట తాహాసిల్దార్ కు వినతి పత్రం

**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** కడప రెవెన్యూ డివిజన్ నుంచి ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను రాజంపేట డివిజన్ కు మార్చుతూ ప్రభుత్వం తెలియజేయడంతో ఒంటిమిట్ట సిద్ధపటం మండలాల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది కడపకు వెళ్లాలంటే 25 కిలోమీటర్లు మాత్రమే రాయచోటికి వెళ్లాలంటే 90 కిలోమీటర్ల వెళ్లాల్సి ఉంటుంది. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక గౌరవాన్ని పెంచుతుంది ప్రతి సంవత్సరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు పౌర్ణమి కళ్యాణానికి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు రామయ్యకు ఇవ్వడం ఏకశిలా నగరం ఒంటిమిట్టకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏకశిలా నగరం ఒంటిమిట్ట దేవస్థానాన్ని అధికారిక రాష్ట్ర దేవాలయంగా ప్రకటించుకోవడానికి ఒంటిమిట్ట ప్రజలు చేపట్టిన శాంతియుత ఆందోళన సాధించిన గొప్ప విజయం. ఒంటిమిట్ట సిద్ధం మండలాల ప్రజలు ఏకమై ర్యాలీలు ధర్నాలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ప్రభుత్వం ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని దేవాలయం దృష్టిలో ఉంచుకుని తీరు మారి గతంలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధం మండలాలను యధావిధిగా కొనసాగించాలనిజేఏసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు చైర్మన్ గంగిరెడ్డి. చెరువు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య. జేఏసీ నాయకులు రఘురాం రెడ్డి సుబ్బారెడ్డి. పాటయ్య. వెంకటేశు. బాలరాజు శివరాజు. తదితరులు. రవి. సుధాకర్ పాల్గొన్నారు.

# ఎన్.ఏ.ఆర్.ఎల్ ల్యాబొరేటరీని సందర్శించిన మిట్స్ విద్యార్థులు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ 'మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ'లో బి.టెక్ మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా,మిట్స్ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి,గాదంకిలోని నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ (ఎన్.ఏ.ఆర్.ఎల్) సందర్శించారు.పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఈ సంస్థను సందర్శించారు. ఇందులో భాగంగా వాతావరణ శాస్త్రాలు, ఉపగ్రహ కమ్యూనికేషన్,వాతావరణ అంచనా మరియు అంతరిక్ష సాంకేతిక అనువర్తనాల్లో అత్యాధునిక పరిశోధనలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అక్కడ విద్యార్థులు తెలుసుకున్నారు.సాంకేతిక పరిజ్ఞానం,ప్రాజెక్ట్ అభివృద్ధి విధానాలు,పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్,నెట్‌వర్క్ సెక్యూరిటీ,డేటా మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై నేరుగా విద్యార్థులు




అవగాహన పొందారు.ఈ పారిశ్రామిక బహిర్గతం విద్యార్థులకుపుస్తకపఠనం,ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి వీలు కల్పించింది.వాతావరణపరిశోధన అంతరిక్ష అధ్యయనాలలోఉపయోగించే అధునాతన సాంకేతికతల గురించి లోతైన అవగాహనను వారికి అందించిందని,ఈ సందర్శనలో పాల్గొన్న అధ్యాపక బృందంఆర్.కవిప్రియ కె.షబ్బీర్‌బాషాల అన్నారు. విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణ మరియు సైన్స్ టెక్నాలజీలో భవిష్యత్తు కెరీర్‌లకు సిద్ధం చేసేలా తీర్చుటకు ఇది ఒక మంచి అవకాశం అని ఫాకల్టీ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిత్య అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పిచ్చి మొక్కలు తొలగింపు




**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఐదవరోజు ప్రభుత్వ వైద్యశాల నందు గుబురుగా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. అంటువ్యాధులు వాటి నిర్మూలన చర్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అధికారులు మనీష,జయరాం మాట్లాడుతూ వర్షాకాలంలోనే వర్షపు నీరు చుట్టూ ఉండేటటువంటి వ్యర్థ పదార్థాలైన ప్లాస్టిక్ టైర్లు టెంకాయ చిప్పలు నీటి నిలువ గుంతలు డ్రమ్ముల్లో నీటి నిలువ ఉండడం చేత దోమలు చేరి వాటి లార్వా తోటి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని సమయానుకూలంగా పగలు కొన్ని రాత్రి కొన్ని కుట్టే ప్రమాదముంది దీనివలన అతి ప్రమాదకరమైనటువంటి డెంగ్యూ వైరల్ జ్వరాలు మలేరియా టైఫాయిడ్ వైరల్ జ్వరాలు సోకే ప్రమాదం ఉంది కనుక విద్యార్థులందరూ వీటిపైన అవగాహన కలిగి మీ కుటుంబంలోని వారికి పరిసరాలలోని వారికి తెలియజేసి వాటి నుండి రక్షణ పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘు రామయ్య,సి భాస్కర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.



# గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం

**వీరబల్లి, మేజర్‌న్యూస్** : వీరబల్లి మండలం, సానిపాయి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగాయని విచారణ నివేదికలో పేర్కొన్న రాజంపేట డివిజనల్ పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారిగా ఉంటూ మరియు జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించిన మస్తాన్ వల్లి, తాను విచారించి నిధులు దుర్వినియోగం జరిగాయని రూపొందించిన నివేదికపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, సానిపాయి గ్రామపంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకులు నేతి రామ్మోహన్ శుక్రవారం నాడు పంచాయతీరాజ్ కమిషనర్ గౌరవనీయులు కృష్ణ తేజ గారికి ఫిర్యాదు చేయడం జరిగినది. ఇందులో భాగంగా మస్తాన్ వల్లి విచారణ సరిగా చేయలేదని, చాలావరకు తప్పుడు రికార్డులను అభ్యంతరాలు తెలపకపోవడంతో మళ్లీ విచారణ చేపట్టి అలాగే దుర్వినియోగమైన నిధులపై చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగినది ఒక ప్రకటనలో తెలిపారు.

# మెగా జాబ్ మేళా పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలనసంస్థమెప్మాఆధ్వర్యంలోఅన్నమయ్యజిల్లాలోని, రాయచోటి పట్టణము నందు శ్రీ సాయి ఇంజనీరింగ్ కాలేజీ నందు మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళ యందు దాదాపుగా 25 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.కావున జిల్లాలోని ఆసక్తి ఉన్నటువంటి యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన లింక్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.మరిన్ని వివరములుకు (7901610271 ,7901610276 ,7901610324) నంబర్లకు సంప్రదించ గలరు. మీ సమీప మెప్మా కాయలయం లో గాని పురపాలక సంఘ కార్యాలయములో సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోగలని తెలిపారు. ఈ కార్యక్రమములో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీదేవి రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది జిల్లా ఐబీ స్పెషలిస్ట్ నాగరాజు పాల్గొన్నారు.



# జనం కోసమే జనసేన జనవాణి

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే లక్ష్యం – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** జనం కోసమే జనసేన జన వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలియజేశారు. శుక్రవారం చిట్వేలు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన జన వాణి ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ఏర్పాటు చేయడం జరిగిందని, జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మండల నడిబొడ్డున నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వే కోడూరుమార్కెట్ యార్డ్ చైర్మన్ వరలక్ష్మి, ఎంపీటీసీ నాన బాల నాగార్జున, మాదాసు నరసింహా, సర్పంచ్ సంయుక్త, తాసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, పి ఆర్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఏడి, పోలీసులు జనవాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. 1%ూ%3 అర్జీలు ప్రజలు నుంచి స్వీకరించారు. ప్రతి అర్జీదారుడు నుండి క్షుణ్ణంగా సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ శాఖకు సంబంధించిన రైల్వే కోడూరు నియోజ కవర్గ వ్యాప్తంగా సుమారు 50 వేల పైచిలుకు రైతుల భూముల వెబ్లాండ్లో భూమి స్వభావం అనూన్ అతుకు బడిన పట్టాగా తప్పులు ఎంట్రీ చేశారు దీని కారణంగా అర్హులైన వారు సంక్షేమ పథకాలు లబ్ధి పొందలేక పోతున్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న రైతుల భూ సమస్యలు అలాగే ఉన్నాయని. రైతులు సాగుకు అవసరమైన ఖర్చు కోసం క్రాప్ లోన్ పుటిక అధిక వడ్డీకి అప్పులు చేస్తున్నారని అన్నోన్, కారణంగా రిజిస్ట్రేషన్లు జరగకపోవడం వల్ల పిల్లల చదువుల కోసం ఆరోగ్యం అవసరాల కోసం భూమిని అమ్ముకోలేక నానా అవస్థలు పడుతు న్నారు. మన రాష్ట్ర ముఖ్య మంత్రి మన కొత్త రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టుబడులు ఆకర్షించడం చాలా అవసరం అలా అని రైతులు భూ సమస్యలను విస్మరించడం వల్ల కూటమి ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు వస్తుంది అని దయవుంచి రైతుల పక్షాన నిలిచి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా వెళ్లాలని లేకపోతే సమస్యలు పరిష్కారం రైతులకు జరక్కపోతే ప్రభుత్వానికి రైతుల గుండా ఇబ్బందులు తప్పవని ఇవన్నీ క్లుప్తంగా అర్జీలో పొందుపరిచి జనవాణి లో స్థానిక అడ్వకేట్ పారిశ్రామికవేత్త మాదినేని నరేష్ బాబు,ఎమ్మెల్యే కి తెలియచేశారు. ఎక్కువ శాతం ఇల్లు , ఇంటి స్థలాలులేక ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే జనవానిలో కనపడ్డాయి. విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలు భూ సమస్యలు రెవెన్యూ పరంగా ఓ పేరుకుపోయిన వాటి పూర్తి వివరాలు కూడా బయటికి వెల్లడిస్తే రైతులకు భూదారులకు ఎంతో మేలు జరుగుతుంది. సంబంధిత శాఖలకు వారికి అర్జీలు వచ్చిన వాటిని వారి వ్యక్తిగత లాప్టాప్ లో స్కాన్ చేసుకున్నారు. వచ్చిన వినతులపై త్వరతగతిన ప్రతి శాఖ స్పందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమస్యలు ఏమైనా ఉన్న దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం చూపే విధంగా ముందుకు వెళదామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. విశేషంగా ప్రజా సమస్యల వేదికకు వందలాది





మంది అక్కడికి చేరుకున్నారు. పక్క మండలాలు వారు కూడా సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినట్లు సమాచారం. వీటన్నిపై ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మాట్లాడుతూ ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమై ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్, అడుగుజాడల్లో ప్రజా సమస్యల్లో వాటిని పరిష్కరించే దిశగా వెళ్లేందుకు అక్కడే కానీ జాప్యం జరిగిన సహించబోమని ఆయన కార్యక్రమంలో వెల్లడించారు. 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం సొంత కూడును నిర్మించుకునేందుకు విడుదల చేసిన నిధులు అప్పటిలో ఆగిపోయిన ఇండ్లు సుమారు 300 పైచిలుకు ఉన్నట్లు హౌసింగ్ లెక్కలు చెబుతున్నాయి. ఇంటి స్థలాలు లేక ఎందరో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారి సంఖ్య కూడా మండలంలో ఎక్కువగానే కనపడుతున్నట్లు. ప్రజల నుండి వినపడుతున్న మాటలు వీటన్నిటిపై స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకుని ముందుకు వెళితే అందరి సమస్యలు పరిష్కరించబడతాయని జన వానికి వచ్చిన ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్, మద్దూరి మన్మధ,కటికం నాగేంద్ర, నల్లంశెట్టి యానాదయ్య, నార్జాల దాశరధి, ముద్ద బోలు సభాపతి, ముద్ద పోలురామసుబ్బయ్య,ధర్మయ్య, కొనిశెట్టి సుబ్బరాయుడు, పురం గోపాల్, ఎర్రజన్న గారి చలపతి, సుధీర్ కుమార్ రెడ్డి, మాదాసు శివ, సింగనమల శివ, మాదినేని రాజా, పెద్దం గారి సాయి, కొండయ్య గారి పల్లి మనీ, ఆనందల సాయి, సుంకర శీను, జనసేన నాయకులు జన సైనికులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డు గ్రహీత ఉదయ్ మోహన్ రెడ్డికి ఘనసన్మానం

– భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్న్యూస్ :** ఢిల్లీలో సేవారత్న అవార్డు అందుకున్న వెలుగు సంస్థ కార్యదర్శి ఎం.ఉదయ మోహన్ రెడ్డిని మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘంఆధ్వర్యంలోఘనంగాసన్మానించిశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శుక్రవారం అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూచాలాసంవత్సరాలుగాబదిరులు,వికలాంగులకు,వృద్ధ మహిళలకుసేవలుఅందిస్తున్నఉదయమోహన్ రెడ్డి సేవారత్న అవార్డు అందుకోవడం చాలాసంతోషంగాఉందని శుభాకాంక్షలు తెలిపారు.ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఉదయ్ మోహన్ రెడ్డి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.దేవేందర్ రెడ్డి,సహాయకార్యదర్శిపి.ప్రసాద్రెడ్డి,కోశాధికారిఎం.చంద్రశేఖర్రెడ్డి,ఎం. ఉదయా రెడ్డి,కార్యవర్గసభ్యులు పి.రామమోహన్ రెడ్డి,టి.రాజారెడ్డి,డి.మల్ రెడ్డి, ఎం.విజయ్కుమార్రెడ్డి, ఆర్.శివకుమార్రెడ్డి,పి.హరినాథ్రెడ్డిలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్య సమస్యలపై అవగాహన



**పెద్దమండ్యం,మేజర్న్యూస్ :** జాతీయ ఎన్.సి.సి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా రెండవ రోజైన శుక్రవారం యన్.ఓ పల్లెలోని పాఠశాల మరియు గ్రామంలో పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్య సమస్యలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల చుట్టూ కంచె నిర్మించడం,ఎండిపోయిన చెట్లు తొల గించడం,పైపు లైన్ వేయడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరిగి ంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని,స్వచ్ఛమైన నీరు త్రాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పి.ఓ యస్.వెంకటనరసయ్య,తెలుగు అధ్యాపకులు ముస్తఫా, వాణిజ్యశాస్త్రం అధ్యాపకుడు ఆంజనేయులు,వృక్షశాస్త్రం అధ్యాపకుడు సాంబశివ,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విలువలు లేని విద్య సమాజానికి హాని కారం





- మొక్కలు నాటాండి పర్యావరణాన్ని పెంపొందించండి
- ఆత్మవిశ్వాసం, ఉన్నప్పుడే ఒత్తిడి దూరమవుతుంది
- మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** నైతిక విలువలు లేని విద్య వల్ల దీర్ఘకాలంలో సమాజానికి హాని పొంచి ఉందని బడిలో పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలపై బోధించినప్పుడే వారిలో మనం ఆశిస్తున్న మార్పును సాధించగలుగుతామని ,పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపైనా ఉందని మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి,ఉమ్మడి జిల్లాల సెక్రెటరీ వెంకట రామానాయుడు పేర్కొన్నారు. సంబేపల్లి మండలం పెద్ద జంగం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మానవత సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువల పై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తో కలిసి విధ్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పిల్లలను ప్రేమించేవారు గురువులేనని, అటువంటి గురువులను అపహాస్యం చేయడం, విమర్శించడం తగదన్నారు. గొప్పవారి జీవిత చరిత్రలను చదవడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని సూచించారు.చదువుతో పాటు ప్రతి పనికీ ఒక ప్రణాళిక ఉండాలని, సమయపాలన పాటిస్తే ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలమని, అందుకోసం పరిశుభ్రంగా ఉండటం, వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ పనులు తాము చేసుకోవడం అలవర్చుకోవాలని, కీర్తనలుఆలపించడం,క్రీడలు,చిత్రలేఖనం, సంగీతం లాంటివాటిని చదువుకు అదనంగా నేర్చుకోవాలని కోరారు. “మనం ఇతరుల నుంచి ఎలాంటివి వద్దు అనుకుంటామో, అవి మనం ఇతరులకు చేయకూడదన్నారు.ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతోకలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతం జైచంద్ర రెడ్డి ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతం రెడ్డి వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్లు రామచంద్ర రెడ్డి,మేకల శివా రెడ్డి,మాజీ అధ్యక్షులు ఖాదర్ భాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్కస్ త్రో విభాగంలో స్టేట్ ఫస్ట్ సాధించిన ఆయేషాకి సన్మానం

**రాజంపేట రూరల్, మేజర్న్యూస్ :** వినుకొండలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఏపీ అథ్లెటిక్స్ అండర్ 17 ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి డిస్కస్ త్రో విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతాంజలి జూనియర్ కళాశాల సీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్ బి ఆయేషాని గీతాంజలి కళాశాల సంస్థల చైర్మన్ ఎస్.వి.రమణ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్వి రమణ మాట్లాడుతూ డిస్కస్ త్రోలో పాల్గొని అందులో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం తమకెంతో గర్వంగా ఉందని ఈమె డిసెంబర్ 10వ తేదీన లక్నోలో జరగనున్న నేషనల్అథ్లెటిక్స్ఛాంపియన్షిప్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. స్టేట్ స్థాయిలో మొదటి స్థానం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని నేషనల్లో కూడా అత్యుత్తమ ఫలితం సాధించి తన లక్ష్యాన్ని సాధించాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆయేషాను శాలువా, పూలమాలల తోఘనంగా సత్కరించారు .కార్యక్రమంలో టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు టి లక్ష్మీనారాయణ ,వాలీబాల్ కోచ్ ఎస్ షామీర్భాష , గీతాంజలి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ఎస్చలపతి,గీతాంజలిజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాసులు రెడ్డి, ఉషోదయ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మురళి, బి రమేష్ పాల్గొన్నారు.



# మదనపల్లె జిల్లా ఏర్పాటు సరికొత్త అధ్యాయానికి నాంది



- ప్రజల మనోభావాలను గౌరవించిన కూటమి ప్రభుత్వం
- నాడు పెద్దిరెడ్డి స్వార్థంతోనే మదనపల్లెకి మొండిచేయి
- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల మనోభావాలను గౌరవించి కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లాగా ప్రకటించడంతో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లయిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.మదనపల్లి జిల్లా ఏర్పాటయిన సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో గురువారం రాత్రి పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ నందు కృతజ్ఞతా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరైన ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాక మునుపే మదనపల్లి ప్రాంత విశిష్టతను బ్రిటీష్ వారు గుర్తించారన్నారు.ఇక్కడ సబ్ కలెక్టర్ కార్యాలయం,డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేశారన్నారు.అదేవిధంగా ఐర్లాండ్ దేశానికి చెందిన మహిళ అనిబిసెంట్ ఇక్కడ వాతావరణాన్ని పరిశీలించి బిసెంట్ దివ్యజ్ఞాన కళాశాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మదనపల్లిపై వారికి ఉన్నటువంటి సదాభిప్రాయం వైసిపి నాయకులకు లేదని ఆరోపించారు.వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జిల్లాల పునర్విభజన జరిగిందని,ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో వైసీపీలో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డిలు మదనపల్లి జిల్లా పేరు ఎత్తకపోవడం శోచనీయమన్నారు.మదనపల్లె జిల్లా కేంద్రం అయితే ఎక్కడ అభివృద్ధి చెందుతుందోనని అసూయతో జిల్లా కేంద్రం కాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.జిల్లా కేంద్రమైతే ఏమి ప్రయోజనం ఉంటుందని వైసిపి నాయకులు అనేకమార్లు వ్యాఖ్యలు చేశారన్నారు.జిల్లా కేంద్రమైతే మౌలిక సదుపాయాలు పెరుగుతాయని,రోడ్ల విస్తరణ జరుగుతుందని,నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని,ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, శరవేగంగా అభివృద్ధి చెందడంతోపాటు జిల్లా అధికారులకు సంబంధించిన కార్యాలయాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని,ఇవన్నీ వైసిపి నాయకులకు తెలియదా అని చురకలంటించారు.పెద్దిరెడ్డి కుటుంబం తమ రాజకీయ స్వార్థం కోసం పుంగనూరు నియోజకవర్గాన్ని జిల్లా పరంగా చిత్తూరులో ఉంచిందని, పార్లమెంట్ ఎన్నికల కోసం రాజంపేటలో ఉండే విధంగా జాగ్రత్త పడిందన్నారు.జిల్లాల పునర్విభజన సమయంలో మదనపల్లి జిల్లా కోసం తెలుగుదేశం,జనసేన,బిజెపి,ఉభయ కమ్యూనిస్టు పార్టీలు,కాంగ్రెస్,బాస్,ఎమ్మార్పి ఎస్,బహుజన సేన ఇలా అన్ని పార్టీలు జిల్లా సాధన సమితిగా ఏర్పడి అనేక ఉద్యమాలు చేపట్టాయన్నారు.ఈ ఉద్యమాల్లో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులపై వైసిపి ప్రభుత్వం కేసులు బనాయించిం దన్నారు. అయిన ప్పటికీ చెక్కుచెదరని విశ్వాసంతో పోరాటాలు చేశారని గుర్తుచేశారు.మదనపల్లి జిల్లా కోసం పోరాడి కేసులతో ఇబ్బంది పడిన వారి పేర్లను శిలాఫలకం ఏర్పాటు చేసి అందులో ముద్రించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదనపల్లి పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి జిల్లానుచేసిమాట నిలుపుకున్నారని కొనియాడారు. మదనపల్లి జిల్లా ఆవశ్యకతను అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రస్తావించిన తీరు అద్భుతమని ప్రశంసించారు.మదనపల్లి జిల్లా కేంద్రం చేసిన సీఎంచంద్రబాబు,డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ బాబులకు సహ కరించిన వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘా లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# చైతన్య స్వచ్ఛంధ సంస్థలో ఘనంగా పూలే 135వ వర్ధంతి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో నడపడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే 135 వర్ధంతిని జరుపుకున్నారు. ఇందులో భాగంగా చిత్రపటానికి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.యస్.బాబు మరియు జనరల్ సెక్రటరీ కవితరాణి,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జివి ఎస్ బాబు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను, అంధ విశ్వాసాలను,అణచివేతను తీవ్రంగా ప్రశ్నించిన మహనీయుడు,సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.పూలే ఆశయ సాధనకై ఆయన చేసిన అవిశ్రాంత కృషిని గుర్తు చేసుకుంటున్నా మన్నారు.అనంతరం జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ సంస్కరణల వైపు అడుగుపూలే విద్య,సమాజ సంస్కరణల ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మారు.కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడలాంటిదని, అంటరానితనం అమానుషమని ఖండించారు.ముఖ్యంగా,మహిళల విద్య కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైందన్నారు.1848లోనే ఆయన తన సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు.ఒక మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేయడం ఆ రోజుల్లో ఒక విప్లవం.సత్యశోధక్ సమాజ్ స్థాపన సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి,సత్యాన్ని,సమానత్వాన్ని స్థాపించడానికి, 1873లో ఆయన 'సత్యశోధక్ సమాజ్' (సత్యాన్ని వెతికే సమాజం)ను స్థాపించారు.మనిషిని మనిషిగా గుర్తించాలని,దేవుడి పేరుతో జరిగే దోపిడీని అంతం చేయాలని ఈ సమాజ్ ద్వారా ప్రజలను చైతన్యపరి చారు.రైతుల ,శ్రామికుల కష్టాలను అణచివేతదారుల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యలను 'గులాంగిరి'(బానిసత్వం)వంటి రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ముత్తు ఆంగ్ల మాధ్యమా పాఠశాల ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో ఆనంద వృద్ధాశ్రమం సిబ్బంది మరియు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

– ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు – పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ కు వినతి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయంఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఏమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ కి గ్రామ,వార్డు సచివాలయ ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు,గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పంజూరి లీలావతిలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని,ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు అందరికీస్పెషల్ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,ఉద్యోగులుఅందరికీస్పష్టమైన జాబ్ చార్ట్ అమలుచేయాలి,ఉద్యోగులు అందరికీ ప్రమోషన్ చానల్ ఏర్పాటుచేయాలి,అంతరజిల్లాల బదిలీలు అన్నికేటగిరీలవారికిఅవకాశంకల్పించాలనికోరా రు. కార్యక్రమంలోసచివాలయంఉద్యోగులు పాల్గొన్నారు.



# మదనపల్లె జిల్లా ఏర్పాటుపై అభ్యంతరాల ఆహ్వానం

– అభ్యంతరాలను ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్‌కు పంపాలి – జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జిల్లా మదనపల్లె రెవెన్యూ డివిజన్లోని 11 మండలాలు, అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి, మండలాలు చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్లోని చౌడేపల్లి, పుంగనూరు, సదుం, సోమల మండలాలను కలిపి నూతన మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల నుండి ఈ ప్రతిపాదన పై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడం అయినదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని చౌడేపల్లి మరియు పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్లోకి చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని సదుం మరియు సోమల మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి అన్నమయ్య జిల్లా రాయచోటి రెవెన్యూ డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి మండలాలను నూతనంగా ఏర్పాటయ్యే పీలేరు డివిజన్లోకి, అన్నమయ్య జిల్లా మదనపల్లె డివిజన్లోని కలికిరి, వాల్మీకిపురం మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి కలపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే ప్రజలు అభ్యంతరాలను తెలుపవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సదరు అభ్యంతరాలను... ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

# ఒంటిమిట్ట,సిద్ధవటం మండలాలను రాజంపేట డివిజన్లోకి కలపడంపై అభ్యంతరాల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, కడప రెవెన్యూ డివిజన్ లో భాగంగా ఉన్న ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలను... అన్నమయ్య జిల్లా, రాజంపేట డివిజన్ లోకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా మండలాలలో నివసిస్తూ ప్రభావితమయ్యే అవకాశం ఉన్న వారందరి ద్వారా ఈ ప్రతిపాదనపై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడమైనదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు అభ్యంతరాలను... ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్‌కుఈనెల27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖిత పూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

# దేవిశ్రీ హంతకుడిని కఠినంగా శిక్షించాలి

– కుటుంబ సభ్యులను పరామర్శించిన నిస్సార్ అహమ్మద్

**రామసముద్రం,మేజర్ న్యూస్ :** బెంగుళూరులో హత్యకు గురైన దేవిశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.వైసిపి నాయకులు రెడ్డప్ప కుమార్తె దేవిశ్రీ బెంగళూరులో హత్యకు గురయ్యారు.శుక్రవారం మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం చొక్కవాండ్లపల్లి పంచాయతీ బిక్కంవారిపల్లిలో దేవిశ్రీ కుటుంబ సభ్యులను నిసార్ అహమ్మద్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దేవిశ్రీ హంతకుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.చిన్న వయసులోనే దివ్యశ్రీ హత్యకు గురి కావడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్ర మంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మండల కన్వీనర్ కేశవరెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,గెవన్న,వెంకట రమణారెడ్డి, కృష్ణప్ప,తిమ్మయ్య,రెడ్డి వీరయ్య గౌడ్,కృష్ణారెడ్డి, నాగప్ప,సుదర్శన్, బాలాజీ, ఈశ్వర్ రెడ్డి,విజయ్, స్వామి,చెంగారెడ్డిసర్దార్, నరసింహులు, నాగార్జున, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చెన్నక్రిష్ణ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

